నార్మ్ డైరెక్టర్‌కు రెండు అవార్డులు

వ్యవసాయ యూనివర్సిటీ, డిసెంబర్ 4: సాయిల్స్ సెన్సెస్ తోపాటు ఆర్గానో మినరల్స్ ఫర్టిలైజర్స్ అంశాలపై పరిశోధల నిమిత్తం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ఐసీఏఆర్-నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ (ఐసీఏఆర్-నార్మ్) డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావుకు అవార్డులు అందజేశాయి. సాయిల్ సైన్సెస్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు కోరమాండల్ ప్లాంట్ న్యూట్రీషియన్ అవార్డును అసోషియేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన సెమినార్‌లో బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర రసాయనాలు, ఎరువుల మంత్రి అనుప్రియ పటేల్ నుంచి అందుకున్నారు. ఇండియన్ జర్నల్ ఆఫ్ ఫర్టిలైజర్స్ ఏప్రిల్ సంచికలో ప్రచురించిన భారత్‌లో సుస్థిర వ్యవసాయం, వాతావరణ చర్య, ఆర్గానోమినరల్ ఫర్టిలైజర్ తన పరిశోధనా పత్రానికి వ్యవసాయ శాస్త్రవేత్త మొరార్జీ మెమోరియల్ అవార్డును కూడా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్మ్ సంస్థ శాస్త్రవేత్తలు, అధికారులు తమకెంతో సహకరించారని గుర్తుచేశారు.

సీఎం కప్-2024 క్రీడాపోటీలకు దరఖాస్తులు

మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 4: సీఎం కప్-2024 పేరు గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో క్రీడాపోటీలు నిర్వహిస్తున్నామని, ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు WWW.CMCUP2024. GOV.IN పోర్టల్ ద్వారా పేర్లను నమోదు చేసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ స్థాయిలో ఈనెల 7, 8వ తేదీల్లో, మండల, మున్సిపాలిటీ స్థాయిలో ఈనెల 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు, జిల్లా స్థాయిలో ఈనెల 16 నుంచి 21వ తేదీ వరకు, రాష్ట్రస్థాయిలో ఈనెల 27 నుంచి జనవరి 2వ తేదీ వరకు పోటీలు ఉంటాయని అన్నారు. ఇందులో పాల్గొనే క్రీడాకారులు వయస్సు ధ్రువీకరణ పత్రం లేదా 10వ తరగతి మేమో, ఫొటో, ఆధార్ కార్డును తప్పని సరిగా సంబంధిత అధికారులకు సమర్పించాలని సూచించారు.

ఓయూలో పార్ట్‌టైం లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులు

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 4: ఓయూ కళాశాలలోని హిస్టరీ విభాగంలో పార్ట్‌టైం లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ హిస్టరీ కోర్సు ను బోధించేందుకు అర్హులైన వ్యక్తులను దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. హిస్టరీ సబ్జెక్టులో 55 శాతం మార్కులతో పీజీ పూర్తి చేయడంతో పాటు నెట్, సెట్‌లో అర్హత సాధించడం లేదా పీహెచ్‌డీ పూర్తి చేసి ఉండాలని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 7వతేదీ సాయంత్రం 5 గంటలలోపు తమ దరఖాస్తులను తమ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. రాత పరీక్ష, ఇంటర్వ్యూల ద్వారా నియామకాలు చేపడతామని స్పష్టం చేశారు.

మేళ్లచెర్వు శివాలయంలో హుండీ లెక్కిస్తున్న సిబ్బంది

మేళ్లచెర్వు శివాలయానికి రూ.4.14లక్షల ఆదాయం

మేళ్లచెర్వు, డిసెంబర్ 4 : పట్టణంలోని ఇష్టకామేశ్వరీ సమేత స్వయంభు శంభులింగేశ్వర స్వామి ఆలయంలోని హుండీ, పూజ టికెట్ల ద్వారా రూ. 4.14 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి గుజ్జల కొండారెడ్డి బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. దేవాదాయ శాఖ మిర్యాలగూడ డివిజన్ పరిశీలకుడు ఏడుకొండలు పర్యవేక్షణలో హుండీని లెక్కించగా కార్తిక మాసం సందర్భంగా వివిధ పూజా టికెట్ల ద్వారా రూ.2,05,402, హుండీ ద్వారా రూ. 2,08,705 ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు. మొత్తం రూ. 4,14,104 ఆదాయం సమకూరిందని తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ శాగం రెడ్డి శంభిరెడ్డి, సభ్యులు కమతం శ్రీనివాస్‌రావు, శాగంరెడ్డి గోవిందర్‌రెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.

వైభవంగా నృసింహుడి కల్యాణం

నిత్యకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి, డిసెంబర్ 4 : మండల పరిధిలోని మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణాన్ని బుధవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

మాట్లాడుతున్న ఎంఈఓ కె.వెంకటాచారి

మఠంపల్లి, డిసెంబర్ 4 : స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఐఈఆర్‌సీ సెంటర్ ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ కె.వెంకటాచారి, కాంప్లెక్స్ హెచ్‌ఎం షేక్ మౌలానా, హెచ్‌ఎం కె.కిరీటం, బి.రాధమ్మ, సుప్రత్ జహాన్, ఐఆర్పీ ఎం.రంగారావు, ఎస్.నాగలక్ష్మి, జ్యోత్స్న, నీరజ తదితరులున్నారు.

ప్రజాపాలన ఉత్సవాలపై ఆత్మవిమర్శ చేసుకోవాలి : సీపీఎం

మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి అనంత ప్రకాశ్

పాలకవీడు, డిసెంబర్ 4 : ప్రజాపాలన ఉత్సవాలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఆత్మవిమర్శ చేసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి అనంత ప్రకాశ్ అన్నా రు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. అలివి కాని హామీలిచ్చి రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చాడని, ప్రజాగ్రహానికి గురికాక ముందే హామీలు అమలు చేయాలని కోరారు. సమావేశంలో నరసింహ, సైదయ్య, పురుషోత్తంరెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

డీఏలను వెంటనే విడుదల చేయాలి

● జిల్లా ఉద్యోగ జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఉద్యోగ జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్‌రెడ్డి

భువనగిరి అర్బన్, డిసెంబర్ 4: ప్రభుత్వం ఉద్యోగస్తులకు ఇచ్చే డీఏలను వెంటనే విడుదల చేయాలని జిల్లా ఉద్యోగ జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్లో నిర్వహించిన జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికశాఖలో పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు. గెజిటెడ్ అధికారులకు సంబంధించి వెహికల్ బిల్స్‌ను రిలీజ్ చేయాలని, ఎన్నికల విధుల్లో పాల్గొన్న జిల్లా అధికారులకు నెల రోజుల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులుగా ఎజాజ్ అలీఖాన్, శ్రీకాంత్‌రెడ్డి, కార్యదర్శిగా శ్రీనివాస్‌లతో పాటు సభ్యులను ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అంబిక, జైపాల్‌రెడ్డి, యాదయ్య, చైతన్య, దినకర్, బామణి, సైదులు, హరికృష్ణ, చంద్రారెడ్డి, చైతన్య పాల్గొన్నారు.

దివ్యాంగులకు రూ.6వేల పెన్షన్‌ను వెంటనే అమలు చేయాలి

ఆర్డీఓకు వినతి పత్రం ఇస్తున్న వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నాయకులు

చౌటుప్పల్, డిసెంబర్ 4 : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుతవ దివ్యాంగులకు రూ.6వేల పెన్షన్‌ను వెంటనే అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు ఎస్.ప్రకాశ్ అన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట బుధవారం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా పెన్షన్ పెంచలేదన్నారు. జిల్లాలో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, 2016 వికలాంగుల పరిరక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 10 వికలాంగుల సమస్యలపై హైదరాబాద్ ఇందిరపార్కు వద్ద చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని దివ్యాంగులను కోరారు. ఆనంతరం సమస్యలపై ఆర్డీఓ శేఖర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆసంఘం నాయకులు తుంగ భూపాల్ రెడ్డి, బొల్లేపల్లి స్వామి, కొత్త లలిత, పి.శ్యామ్‌సుందర్, కీసర వెంకట్ రెడ్డి, ఏర్పుల శివయ్య, సంజీవ శంకర్, ఆర్. యాదగిరి, బొంతల యాదయ్య, పి.యాద మ్మ, చామట్ల మహేశ్, వెలువర్తి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

మెనూ పాటించకపోతే కఠిన చర్యలు

● సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్ రాజీవ్

మోత్కూరులో కేజీబీవీలో విద్యార్థుల అభ్యసనాన్ని పరిశీలిస్తున్న హైదరాబాద్ సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్ రాజీవ్

మోత్కూరు, డిసెంబర్4 : ఆహారంలో నాణ్యత పాటించకపోయినా, మెనూను పాటించకపోయినా కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్ పి.రాజీవ్ హెచ్చరించారు. జాతీయ అచీవ్‌మెంట్ సర్వే 2024 పరీక్ష కేంద్రాల పరిశీలనలో భాగంగా పట్టణంలోని గాంధీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అక్షర ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలకల విద్యాలయం, ప్రభుత్వ ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

విద్యార్థులతో పాఠాలను చదివించారు. వసతుల మెరుగుకు ప్రత్యేక శ్రద్ధను చూపాలని, కేజీబీవీ ఎస్ఓ యాదమ్మను ఆదేశించారు. కార్యక్రమంలోజీఈసీఓ హజారి శిరీష, సీహెచ్ రాధ, ఎంఈఓ గోపాల్‌రెడ్డి, ఎస్ఓ యాదమ్మ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

హుజూర్‌నగర్ రూరల్, డిసెంబర్ 4 : పట్టణ పరిధిలో రోడ్డు ప్రమాదంలో బుధవారం ఓ మహిళ మృతి చెందినది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన జింకల లింగమ్మ (53), భర్త చనిపోవడంతో కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తోంది. ఈ క్రమంలో బుధవారం శ్రీనివాసపురం నుంచి హుజూర్‌నగర్‌కు కూలీ పని కోసం అదే గ్రామానికి చెందిన పారుపల్లి రమేశ్ బైక్‌పై వస్తున్నది. రమేశ్ బైక్‌ను వేగంగా నడుపడంతో వాహనంపై నుంచి కింద పడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం హుజూర్ నగర్ ఏరియా దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి చిన్న కుమారై తిరుపతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ముత్తయ్య తెలిపారు.

ఘంటసాల 102వ జయంతి

సూర్యాపేటటౌన్, డిసెంబర్ 4 : జ్ఞాన సరస్వతి సాంస్కృతిక కళావేదిక ఆధ్వర్యంలో అమర గాయకుడు పద్మశ్రీ ఘంటసాల 102వ జయంతిని బుధవారం రాత్రి శ్రీ గ్రాండ్ బ్యాంకెట్‌హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఘంటసాల చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. కళావేదిక అధ్యక్షుడు, జూనియర్ ఘంటసాల బుర్రి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి రమేశ్, మనం వికాస్ వేదిక అధ్యక్షుడు గణేశ్ పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ మండల నూతన కమిటీ

మందాడి లక్ష్మీరెడ్డి, అధ్యక్షుడు

భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 4 : పట్టణ కేంద్రంలో తెలంగాణ స్టేట్ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ మండల నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల నూతన అధ్యక్షుడిగా మందాడి లక్ష్మీరెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీధర్, సంధ్యారాణి, ప్రధాన కార్యదర్శిగా అంజయ్య, కోశాధికారిగా శంభు లింగారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా బీవీ మేరీ, మనోహర్, షాహేద్ నిస్సా బేగం, లలితకుమారి, జగదీశ్, అడిట్ కన్వీనర్‌గా నరసయ్య, మహిళా కన్వీనర్‌గా కమలా దేవి, వాయిస్ ఆఫ్ తెలంగాణ అనురాగ్‌కుమార్, సోషల్ మీడియా కన్వీనర్‌గా శ్రీనివాసులు, సాంస్కృతిక కమిటీ కన్వీనర్‌గా శ్రీహరి, అకాడమిక్ కన్వీనర్‌గా కళావతి, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారుగా యల్లయ్య, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కొణిజేటి రోశయ్య సేవలు చిరస్మరణీయం

ఆలేరు టౌన్, డిసెంబర్ 4 : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రిగా, తమిళనాడు గవర్నర్‌గా కొణిజేటి రోశయ్య సేవలు చిరస్మరణీయమని ఆలేరు వాసవి పరపతి సంఘం సభ్యులు అన్నారు. ఆలేరు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆ సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సముద్రాల శ్రీనివాస్, వాసవి పరపతి సంఘం కోశాధికారి కస్తూరి వెంకటేశ్, ఉపాధ్యక్షులు రవి, కనక భూషణం పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య

బీబీనగర్, డిసెంబర్ 4 : కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్ మండలం మాచినేనిపల్లె గ్రామానికి చెందిన మరియమ్మ (40) మండలంలోని చిన్నరావులపల్లి గ్రామంలో గొర్ల ఫార్మ్‌లో కొన్ని రోజులుగా పనిచేస్తున్నది. నవంబర్ 30న భార్యాభర్తలు నాగన్న, మృతురాలు మరియమ్మ ఇద్దరూ గొడవ పడి ఫార్మ్ నుంచి వెళ్లి పోయారు. ఇది గమనించిన ఫార్మ్ యజమాని కటికనేని విష్ణువర్ధన్‌రావు వారిని వెతకగా ఆచూకీ లభించలేదు. దీంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసుగా ఫిర్యాదు చేసి దర్యాప్తు చేయాలని కోరాడు. ఈ ఘటనపై పోలీసులు ఫార్మ్‌లో తనిఖీ చేపట్టగా మహిళ పురుగుల మందు తాగి మృతి చెంది ఉండటాన్ని గమనించిన పోలీసులు కేసు నమోదు చేసినట్లు సీఐ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

ఆర్థిక సాయం

వలిగొండ, డిసెంబర్4 : మండలంలోని మొగలిపాక గ్రామానికి చెందిన శ్యామల నరసింహ ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందాడు. అతని కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ నేత, మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్‌రెడ్డి బుధవారం 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పాల సంఘం చైర్మన్ భిక్షపతి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ జడిగే భిక్షపతి, నరసింహ, విష్ణు చారి, జక్క శ్రీనివాస్‌రెడ్డి, ముద్దసాని శేఖర్‌రెడ్డి, మశ్చేందర్, నరేశ్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ ముక్కెర్ల నర్సయ్యకు నివాళి

మోత్కూరు, డిసెంబర్4: మండలంలోని దత్తప్పగూడేనికి చెందిన మాజీ సర్పంచ్ ముక్కెర్ల నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే మందుల సామేల్, ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ పి.వెంకటేశ్వర్లు, మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు కొణతం యాకూబ్‌రెడ్డి, చిప్పలపల్లి మహేందర్‌నాథ్, బీఆర్ఎస్ మండల, మున్సిపాలిటీ అధ్యక్షులు, కార్యదర్శులు పాన్నెబోయిన రమేశ్, జంగ శ్రీను, గజ్జి మల్లేశ్, నాయకులు కొండ సోమయ్య, పి.విష్ణు, బండి వెంకటేశ్, ఎలుగు సోమయ్య, యాదయ్య, గంగుమల్లు, సత్తయ్య వేర్వరుగా నర్సయ్య మృతదేహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చి సంతాపం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీవన్నీ అబద్ధాలే : బీజేపీ

భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 4 : అబద్ధాల పునాదులపై ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలతో పాలన సాగిస్తున్నదని బీజేపీ రాష్ట్ర నాయకుడు దాసరి మల్లేశం విమర్శించారు. మండలంలోని దేశ్‌ముఖి గ్రామంలో బుధవారం నిర్వహించిన బైక్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఏడాది పాలన రాష్ట్ర ప్రజలకు విషాదం మిగిలింది తప్ప జరిగిందేమీ లేదని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గుండ్ల రాజుయాదవ్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, నాయకులు కొంతం శివశంకర్, తోటకూరి మనీశ్, కృష్ణారెడ్డి, పల్లెకాడి బసయ్య, బైరు వెంకటేశ్, జంగయ్య మేకల రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేకాడుతున్న ఐదుగురి అరెస్ట్

భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 4 : పేకాట ఆడుతుండగా ఐదుగురు వ్యక్తులను పట్టుకొని కేసు నమోదు చేసినట్టు స్థానిక ఎస్ఐ కంచర్ల భాస్కర్‌రెడ్డి బుధవారం విలేకరులకు తెలిపారు. మండలంలోని జలాల్‌పూర్ గ్రామ శివారులోని ఓ వెంచర్‌లో బుధవారం సాయంత్రం జలాల్‌పూర్ గ్రామానికి చెందిన నక్క శ్రీనివాస్ రెడ్డి, పర్వతం సంజీవ, సామల సుధాకర్‌రెడ్డి, గంజి విగ్నేశ్, వంగూరి బాలరాజు డబ్బులు బెట్టింగ్ పెట్టి పేకాట ఆడుతుండగా పోలీసులు పట్టుకున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఎస్సై తోపాటు హెడ్ కానిస్టేబుల్ యాదగిరి, పోలీసులు రవీందర్ ముత్తయ్య తదితరులు ఉన్నారు.

ప్రభుత్వం ఏం సాధించిందని విజయోత్సవ సభలు

● బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిగ వెంకటేశ్

నేరేడుచర్ల : బీసీ గురుకుల పాఠశాలలో ఆహారాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ నాయకులు

నేరేడుచర్ల, డిసెంబర్ 4 : రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలంలో ఏ సాధించిందని విజయోత్సవ సభలు నిర్వహిస్తుందో చెప్పాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గురుకుల బాట జిల్లా ఇన్‌చార్జి సిగ వెంకటేశ్ గౌడ్ అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు చేపట్టిన గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని బీసీ గురుకుల పాఠశాలను బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, గురుకుల హాస్టళ్లలో చదివే విద్యార్థులకు కార్పొరేట్ విద్య, నాణ్యమైన భోజనం అందేదన్నారు. నేడు విద్యార్థులకు పురుగుల అన్నం, నీళ్ల చారు పెడుతున్నారని, అవి తిన్న విద్యార్థులు అస్వస్థతకు గురై కొంత మంది విద్యార్థులు మృతి చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని కోరారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నియోజకవర్గంలోని అన్ని గురుకుల, వసతి గృహాలను సందర్శించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర కమిటీ నాయకులు రామకృష్ణ, ఒడ్డుపల్లి సందీప్, నెమ్మాది శ్రీనివాస్‌కుమార్, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, కౌన్సిలర్ సాయి, నియోజకవర్గ నాయకుడు నవీన్, మాజీ మండలాధ్యక్షుడు శ్రీను, నాయకులు ఉన్నారు.

కలెక్టరేట్ ఎదుట పీడీఎస్ఎఫ్ ధర్నా

సూర్యాపేటటౌన్ : గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలను నిరసిస్తూ పీడీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి ఏసీ రాంబాబుకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నాగరాజు, ప్రియ, రవి, శ్రవణ్, యగ్నేశ్, జి.బన్నీ, ప్రేమ్ కుమార్, అరుణ్ ఉన్నారు.

పేద విద్యార్థుల అభ్యున్నతికి బాటలు వేయాలి

అధ్యాపకుడు వెంకట్‌రెడ్డి రూపొందించిన ఇంగ్లిష్ స్టడీ మెటీరియల్ ఆవిష్కరిస్తున్న కూరెళ్ల విఠలాచార్య తదితరులు

● డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య

రామగిరి, డిసెంబర్ 3: ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు వచ్చే పేద విద్యార్థుల అభ్యున్నతికి బాటలు వేసి ఉన్నత స్థానంలో ఉండేలా తీర్చిదాలని ప్రముఖ సాహితీ వేత్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య సూచించారు. రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆ కళాశాల సీనియర్ ఇంగ్లిష్ అధ్యాపకుడు, నల్లగొండ వాసి మాలె వెంకట్ రెడ్డి రూపొందించిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్(కమ్యూనికేటివ్ ఇంగ్లిష్)ను ఆవిష్కరించారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా ఇంగ్లిష్ బోధన చేయడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా కూరెళ్ల అభినందించారు. విద్యార్థులు మెటీరియల్ సద్వినియోగం చేసుకుని ఉత్తమ మార్కులు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బుంగ సంజీవ, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుతో ఆర్థికాభివృద్ధి

● చౌటుప్పల్ డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి కవిత

దాసిరెడ్డిగూడెంలో అయిల్‌పామ్ తోటను పరిశీలిస్తున్న కవిత

వలిగొండ, డిసెంబర్ 4 : ఆయిల్ పామ్ తోటల సాగు రైతుల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని చౌటుప్పల్ డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి కె.కవిత అన్నారు. మండలంలోని దాసిరెడ్డిగూడెంలో బుధవారం మహిళా రైతు పకీరు పద్మ సాగు చేసిన అయిల్‌పామ్ తోటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు చేసే రైతులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం టన్నుకు రూ.20,413 అందిస్తుందని, పంట నాలుగు సంవత్సరాల నుంచి దిగుబడి వచ్చే వరకు రైతులు వేచి చూడకుండా అంతర పంటలుగా పత్తి, మిర్చి, బొప్పాయి, వేరుశనగ పంటలను సాగుచేసి ఆర్థికంగా ప్రయోజనం పొందవచ్చని తెలిపారు. ఉద్యాన వన పంటలకు ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం, బీసీలకు 90 శాతం, ఓసీలకు 80 శాతం సబ్సిడీతో డ్రిప్పు పైపులను అందజేస్తుందని, తోటల నిర్వహణ యాజమాన్య ఖర్చుల కోసం నాలుగు సంవత్సరాల వరకు ఎకరానికి రూ.4,200 ఇస్తుందని చెప్పారు.

సజావుగా న్యాస్ పరీక్ష : డీఈఓ

భువనగిరి అర్బన్, డిసెంబర్ 4: పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించేందుకు జాతీయ విద్యా పరిశోధన సంస్థ (ఎస్‌సీఈఆర్‌టీ) జాతీయ స్థాయి సర్వే న్యాస్ పరీక్షను జిల్లాలో బుధవారం నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కె.సత్యానారాయణ తెలిపారు. ఈ పరీక్షలకు జిల్లాలో 3వ తరగతి నుంచి 690 మంది, 6వ తరగతి నుంచి 687 మంది, 9వ తరగతి నుంచి 860 మంది విద్యార్థిని, విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. పరీక్షల నిర్వహిణకు అధ్యాపకులు 132 మంది, పరిశీలకులు 85 మంది పాల్గొన్నట్లు చెప్పారు. న్యాస్ పరీక్షలు సజావుగా జరిగాయని తెలిపారు.

సీఎం కప్‌ను విజయవంతం చేయాలి

బొమ్మలరామారం : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్

మోత్కూరులో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి యాదయ్య

బొమ్మలరామారం, డిసెంబర్ 4: ఈ నెల 7 నుంచి 21వరకు నిర్వహించబోయే సీఎం కప్-2024ను విజయవంతం చేయాలని ఎంప